




చుట్టూరా కటిక చీకటి.

ఎముకలు కొరుక్కుతినే చలి.

బూట్లలో కాళ్లు మండుతున్నాయి.

చేతిలో రైఫిల్ వుందీ లేందీ తెలీటంలేదు. కళ్లు మూసుకున్నాడు రాజా. కళ్లు మండుతున్నాయి. రివ్వున వీచే చలిగాలికి కనుకొలకుల్లోంచి క్రిందకు రాలుతున్నాయి నీళ్లు; క్రింద పడగానే గడ్డకట్టుకుంటాయి.

దాదాపు గంట నుంచీ ఎక్కడా శబ్దంలేదు. అప్పుడప్పుడూ ప్రక్కనుంచీ రాంసింగ్ దగ్గు మాత్రం విన్పిస్తుంది. మరోవేపు నాయర్ గొంతు సన్నగా

"రాజాభాయ్" అని విన్పించింది.

"క్యాహై నాయర్ ?" అన్నాడు రాజా.

"చీనీ రాక్షసులు నిద్రపోతున్నారా ?" అని అడిగాడు నాయర్.

"ఏమో ! నిన్న రాత్రీ ఇలాగే చేశారుకదా. నమ్మలేం."

"రైట్ భాయీ—సరిగ్గా అన్నావు" అన్నాడు రాంసింగ్ ....

"సిగరెట్టుంటే బాగుణ్ణు" అన్నాడు నాయర్.

నాయర్‌కు సిగరెట్ కావాలి ! రాంసింగ్‌కు వాళ్ల వూరికి పోయి పొలంలో తిరగాలని ఉంది ! తనకు.... అంత చలిలోనూ వళ్లు మండుకుపోతూంది తనకు.

"పిరికివాడివి నీవు ! నువ్వెందుకు పనికివస్తావు!" అందికదూ ఆ రోజు ! ఎంత చులకన !

ఆ ఒక్కమాట తనలో ఎంత మార్పు తెచ్చింది.!

*　　　*　　　*

తనకు ఇరవయి సంవత్సరాలు నిండాయి. ఎస్. ఎస్. ఎల్.సి. ప్యాసయ్యాడు. పని ఏమీ లేదు ... ఆ మాట కళ్యాణికి ఎంత చులకన !

కళ్యాణి అంటే తన కెంతో ఇది. తను మంచి ఉద్యోగం సంపాదించి, కళ్యాణిని పెండ్లి చేసుకోవాలి—



కాని అది వప్పుకోవాలిగా

వప్పుకుంటుంది ! మంచి ఉద్యోగం ఉంటే ! ఏమ్మేలు ఉద్యోగాలు లేక రోడ్లవెంట తిరుగుతూంటే, వట్టి 'ఎస్సెల్సీ' వాడికేం దొరుకుతాయి!

కళ్యాణి కండ్లముందే తాను నిరుద్యోగిలా తిరగాల్సివచ్చింది. ఒకరోజు తనే అన్నాడు :

"నేను మిలిటరీలో చేరుతాను" అని.

అప్పుడెంత నవ్వింది కళ్యాణి ! ఆ నవ్వులు తూటాల్లాగా తన గుండెలోకి దిగాయి.

"పిరికివాడివి నీవు ! నీ వెందుకు పనికివస్తావు !" అంది పగలబడి నవ్వుతూ.

ఎంత చులకన ! హేళన ! ఎంత అవమానం ....

అంతే—తర్వాత కళ్యాణిని చూడలేదు తను. రాత్రికి రాత్రే పట్నం పోయాడు.

మిలిటరీలో చేరిపోయాడు.

నాలుగేండ్లయింది. నాలుగేళ్ళలోనూ చాలా నేర్చుకున్నాడు. మెట్రిక్ చదువువల్ల సార్జెంట్ కూడా కాగలిగాడు—గోవా—విముక్తిలో తాను పాల్గొన్నాడు. కాని, తను అనుకోలేదు, ఇలా, ఇక్కడికి వచ్చి యుద్ధం చేయాల్సివస్తుందని.

ఎక్కడి ఆంధ్రదేశం ....

ఎక్కడి మహోన్నత హిమాలయాలు ....

నన్నుని పిల్చు లాల్చీ లెక్కడ? ఆకుచెప్పు లెక్కడ ? మూడంగుళాల దూది పరుపులాంటి కోట్లూ, మూడంగుళాల ఎత్తు మిలిటరీ బూట్లు ఎక్కడ ?

అది స్వర్గం—ఇది అధఃపాతాళం ....

కానీ ఇంతులోనే ఉంది స్వర్గం—వీరస్వర్గం....

తల తిరిగిపోతూంది.....

మెషిన్‌గన్‌లా మనస్సులోకి ఆలోచనలు తగులుతున్నాయి. తను ఏదైనా సరే సాధించాలి ....

కళ్యాణికి తన ధైర్యంచూపాలి; అది మాట ఉపసంహరించుకోవాలి .... సమయం ఆసన్నమైంది కూడా.

* * *

"భాయీ, అటువేపు చూడు" అన్నాడు నాయర్ హెచ్చరిస్తూగా.

'అటువేపు' అంటే ఒకటేవేపు.

ట్రెంచిలోంచి ఉత్తరంగా, దూరంగా ఉన్న పర్వతాల క్రీనీడ వైపు .... ఆ చిక్కని చీకట్లో ఏమి జరిగినా కన్పించదు. ... ఎంతమంది నడిచినా ఎవరూ గమనించలేరు.

"భాయీ, నా కేదో శబ్దం వినిపిస్తూంది" అన్నాడు రాంసింగ్.

"ఎక్కణ్ణుంచి ?" అన్నాడు రాజా.

అప్రయత్నంగా వేలు ట్రిగ్గర్ వద్దకు పోయింది.

"పీడలు కదూ .... అదే కొండ క్రింద.... "

జాగ్రత్తగా, వీలైనంత బాగా నక్షత్రాల కాంతిలో కండ్లు చిట్లించి చూచాడు రాజా.

దూరంగా ఏవో ఆకారాలు వస్తున్నాయి. జాగ్రత్తగా చూచాడు. చిన్న సమూహం .... దాదాపు పదిమంది—పదిహేను కాబోలు.

"భాయీ, చీని రాక్షసులు ...." అన్నాడు నాయర్.

అతని కంఠం ఆనందంతో వణికింది.

"సింగ్ భాయీ, పని పడింది" అన్నాడు రాజా.

"దగ్గరగా రానీ. ఇంకా ఎవరైనా ఉన్నారా వెనక ?"

"కాస్సేపు ఆగు.... మన మిక్కడ ఉన్నట్లు తెలుసా వాళ్ళకి ?"

"తెలీదనుకుంటాను."

"మనవేపే వస్తున్నారు. రేంజిలోకి బాగా రానీ. నాయర్! నీ యిష్టం."

క్షణాలు గడిచిపోసాగాయి. నాయర్ పొజిషన్‌లోకి తెచ్చుకున్నాడు ఆటోమాటిక్‌ని. రాంసింగ్ కుడి కన్ను చీకట్లో జరుగుతున్న సమూహంలోకి చూసింది రైఫిల్ మీదుగా.....

"భాయీ .... జై హింద్—"

"జై హింద్—"

ఒక్కసారి మూడు ఆటోమాటిక్ రైఫిళ్ళ నోళ్ళు తెరిచాయి. వాటినుంచి విస్ఫులింగాలు చీకటిని ఛేదిస్తూ బయలుదేరి గుంపులోకి దూరాయి. బీభత్సమై గుంపు చెదరిపోయింది.

"భాయీ, వెలజల్లు ...." అన్నాడు నాయర్ వణకడితో.

రాజా ఆటోమాటిక్‌ని ఎత్తి ఎడమకూ, కుడికీ తిప్పుతూ పేల్చాడు. రివ్వున పైనుంచి పోయాయి తూటాలు.

రాజా బోర్లా పడుకున్నాడు. అవతల్నించి వా తుపాకులూ వెదజల్లాయి రెండుచోట్ల మం దగ్గర దగ్గరగా.

"రాంసింగ్!.... నేను ఆ వేపునుంచి వెళ్తున్నా అన్నాడు రాజా లేచి. మోకాళ్ళమీదనుంచుని—

"జాగ్రత్త .... అన్నీఉన్నాయా ?" అన్నా రాంసింగ్ .....

"జై హింద్—"

రాజా అలాగే మోచేతులమీదపాకుకుంటూ బయ దేరాడు. చేతిలో రైఫిల్ ఉంది. రాళ్ళుకాలోలు కా తగుల్తున్నాయి

రాంసింగ్, నాయర్—ఇద్దరూ తుపాకులు కా స్తూనే ఉన్నారు.... అవతల్నించీ అదేపనిగా తూటా వర్షం పడుతూంది—

మరో పది గజాలు ....అంతే చాలు....అక్కడ్నుం ఒక్క గ్రెనేడ్— ఆ రెండువృత్యుముఖాలూ న అయిపోతాయి.

రాజా అలాగే పాకుకుంటూ పోసాగాడు చేతు కొంకర్లు పోతున్నా; గుండెలదగ్గరమంటగా ఉంది. మరో కొంచెం...చాలు ....

ఆగి వూపిరి పీల్చుకున్నాడు. కుతనఇప్పుడు శత్రు వుల మెషిన్‌గన్ చప్పుడు స్పష్టంగా వినప తూంది. అందులోంచిమెరుస్తూ చీకట్లోకితూటా ప్రవహిస్తున్నాయిఆగకుండా ....

తను ఉన్న ట్రెంచి వేపు చూచాడు రాజా. మధ్య మధ్య రాంసింగ్, నాయర్ల తుపాకు సమాధానాలు పలుకుతున్నాయి.

బెల్టుకు తగిల్చిన చేతిబాంబు తీశాడు రాజ తడుముతూ .... రెండవది సిద్ధంగా ఉంచుకున్నాడ రైఫిల్ సాజిసన్ మెషిన్‌గన్‌లకు గురిగా ఉం కున్నాడు.

బాగా వూపిరి పీల్చుకున్నాడు. గ్రెనేడ్ పిన్ నోటితో లాగేశాడు.

ఒకటి—రెండు—మూడు—నాలుగు— అయిద —ఒక్క వూపుతో చేత్తో విసిరివేశాడు. ధా మెషిన్‌గన్ వేపు .... వెంటనే మరోటి—ఒకటి— రెండు—పెద్ద ప్రేలుడు !

చిన్న ఉత్పాదంలాంటి వెలుతురు—చప్పుడూ... మెషిన్‌గన్ను రెండూ ఆగిపోయాయి. చేతిలో రైఫిల్ తీసుకున్నాడు; నొక్కాడు. చీకట్లో మృత్యువును పంపాడు.

శత్రుశేషం ఉండకూడదు.

ఫటుఫట లాడింది రైఫిలు.

కాస్సేపు ఆగాడు.... రాంసింగ్, నాయర్ల రైఫిళ్ళు నిశ్శబ్దంగా వున్నాయి.. అదే సంకేతం తనకు.. అవతలివైపునుంచీ శబ్దంలేదు.. కాస్సేపు ఆగి, వచ్చిన త్రోవ జ్ఞప్తిచేసుకుంటూ బయలు దేరాడు.. పదినిముషాలయింది ట్రెంచిలోకి వచ్చి పడేసరికి...రైఫిలు వేడిగా వుంది— చేయి— చల్లగా....

"రాజా భయ్యా...మంచిపనిచేశావ్" అన్నాడు నాయర్..

"మీరిద్దరూ క్షేమమా ?" అన్నాడు రాజా వూపిరిపీల్చుకుంటూ....

45—వ పేజీ చూడండి

"హాఁ—సబ్ ఠీక్ హై" అన్నాడు రాంసింగ్.
"ఎవరయినా మిగిలారా ?" అన్నాడు రాజా.
"ఎవరూ" అన్నాడు నాయర్
[illegible]
"రాంభాయ్ రాజా, నువ్వు కాస్సేపు పడుకో.... వేసున్నాను...." అన్నాడు నాయర్....
"వద్దులే భాయీ...." అన్నాడు రాజా....
"[illegible]"
"సరే—కానీ, జాగ్రత్త...."

అసలు గస్తీలో నిద్రపోకూడదు— నిజమే— కాని, ఆ మాట అనుకుంటూ అనుకుంటూనే కళ్ళు మూతపడిపోతాయి .... అనుకోకుండానే నిద్రపడు తుంది .... ఎప్పుడో గబుక్కున మెలకువ— తక్ష ణం చెయ్యి రైఫిల్ ట్రిగ్గర్ దగ్గర ఉంటుంది—

చావు బ్రతుకుల మధ్య క్షణం విరామం....

కళ్ళు మూసుకున్నాడు రాజా .... ఆలోచనలు— మళ్ళీ అదే కళ్యాణి తన్ను ఎంత అవమానం చేసింది !

"అలాగే అనుకుంటూవుండు..సంగతి చెప్తాను." అనుకున్నాడు రాజా.

* * *

తెలతెల్లవారింది. ముగ్గురిమీదా వెలుతురు ప్రసరించింది.... చుట్టూ చూచారు ముగ్గురూ....

రాత్రి చచ్చిన శత్రు సైనికుల శవాలు అక్కడే ఉన్నాయి.... కనీసం పదిమంది ఉన్నారు.... రెండు మెషీనుగన్నులు ఏమైపోయాయో గాని పక్క పక్కనే రెండు చిన్నగోతులు కన్పించాయి.... పారి పోయిన వాళ్ళు చనిపోయినవాళ్ళనీ దెబ్బలు తిన్న వాళ్ళనీ వదిలి పారిపోయినట్లున్నారు..

"భాయీ, వెళ్ళి చూద్దామా ?" అన్నాడు రాంసింగ్....

"పదో— నాయర్‌భాయ్— కొంచెం జాగ్రత్త" అన్నాడు రాంసింగ్ ట్రెంచ్‌లోనుంచి లేస్తూ. ఇద్దరూ బయలుదేరారు శవాలవైపు.. దాదాపు వందగజాలుంది మధ్య... ఎడమ చేతికీ, ఛాతీకి మధ్య రైఫిల్ ఉంచుకుని, కుడిచేతి చూపుడు వేలుతో ట్రిగ్గర్‌ను పదిలంగా పట్టుకుని ఇద్దరూ నడిచారు.

చిందర వందరగా పడివున్నాయి దేహాలు.... ఒకతని తల కన్పించలేదు .... మరొకడి ముఖం నిండా నెత్తురుగడ్డ కట్టుకుంది.... మరొకతని కడుపు లోంచి ప్రేవులు పచ్చగా పక్కకు వచ్చేశాయి.... వికృతంగా, మృత్యువు పలువిధాలుగా అంతిమ విన్యా సం చేసింది వారిమీద....

"భాయీ, వీళ్ళందరికీ పెళ్ళాం, బిడ్డలూ ఉండరా ?" అన్నాడు రాంసింగ్..

"ఉంటారు—" అన్నాడు రాజా....

"కాగితాలేమయినా చూదాలా ?" అన్నాడు రాజా....

అందరి దేహాలు తడిమి, వెతికారు.... ఏమీ దొరక లేదు...

"ఏమీలేదు — పద, పోదాం...." అన్నాడు రాజా. నెత్తురు కారి, గడ్డకట్టినచోట, ఎరుపూ తెలుపూ విచిత్రంగా మెరిశాయి మంచుమీద....

"భాయీ, వాళ్ళు ఖచ్చితంగా వస్తారు మళ్ళీ" అన్నాడు నాయర్; ఇద్దరూ ట్రెంచిలో చేరిం తర్వాత ...

"నిజం...." అన్నాడు రాజా..

"ఏ తూటాల బెల్టు ఇంకా ఎంత ఉంది ?" రాంసింగ్ అడిగాడు..

"ఫరవాలేదు...." అన్నాడు రాజా.

## ఖీరువు

17-వ పేజీ తరువాయి

[illegible]

"ఇవాళ తేదీ ఎంత?" అన్నాడు నాయర్....

"మనం ఇక్కడికి వచ్చింది మూడురాత్రుల ముందు— పదిహేనో తేదీ— అంటే ఈరోజు పద్దెనిమిది" అన్నాడు రాజా....

"వారెవా ! ఇవాళ నా పుట్టినరోజు—" అన్నాడు నాయర్ నవ్వి .... రాజా, రాంసింగ్ — ఇద్దరూ నాయర్‌తో కరచాలనం చేశారు.

"మెనీ హేపీ రిటర్న్స్" అన్నాడు రాజా ఇంగ్లీషులో

"థాంక్స్ రాజా" అన్నాడు నాయర్ ఆనందంగా.

* * *

మధ్యాహ్నం కావస్తోంది .... ఎక్కడా అలికిడిలేదు.. వెనుక పటాలంనుంచి సమాచారం లేదు.... తమను అక్కడే ఉండమన్నారు.. [illegible] డయినా జనసంచారం కన్పిస్తే వెంటనే అయిదు మైళ్ళు వెనక్కిపోయి వార్త అందించాలి.. ఇంత


# ఋజువైన పామాలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకొనండి






## పామాలివ్ పెర్‌ఫ్యూమ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...

మీ జుత్తును పోషిస్తుంది. నిడువైన, ఒత్తుగావున్న జుత్తు పామాలివ్‌తో సహజంగా అమరుతుంది. మనోహరమైన మూడు సువాసనలతో దొరుకుతుంది — గులాబి, లవెండర్, మల్లె.




## పామాలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతితో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది. దీనిని ఉప యోగిస్తే జుత్తుకు కొత్త అందం సమకూడుతుంది. పామాలివ్ యొక్క అపారమైన, పరిపోషక నురగ మీ జుత్తును, తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది.

అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామాలివ్ ఎంచుకొంటారు

PCH-SPA.TEL

## భీరువు

దాకా, రెండుసార్లు శత్రువులు దాడిచేశారు తమ పోస్టుమీద రెండుసార్లూ దాదాపు ఇరవయ్యో, ముప్ఫయ్యమంది వచ్చారు బహుశా వహారావాళ్ళు, అగ్రగామిదళంవారూ కావచ్చు— రెండుసార్లూ దెబ్బలు తినిపోయారు— ఈసారి— ఏమో.

"వలాంగ్‌నుంచి వార్తవస్తే బాగుణ్ను!" అనుకున్నాడు రాజు..

* * *

మధ్యాహ్నం ఒంటిగంట కావచ్చింది మబ్బుల మధ్యనుంచి సూర్యునివేడి హాయిగా తగుల్తోంది. నాయరూ, రాంసింగ్ ఏదో మాట్లాడుకుంటున్నారు హిందీలో రాజు ఆలోచనలంతా మరోచోట ఉన్నాయి

"పిరికి వాడివి నీవు "

కల్యాణి తనముందు నిలిచి అన్నట్నుంది. అవి మాటలుకావు— నిప్పులు—గుండెలు రగిల్చే చిచ్చులు.

కోపంగా, బాధగా ఆటోమాటిక్‌మీద తల వంచుకున్నాడు రాజు .

"భాయీ, దూరంగా ఏమిటది ?" అన్నాడు నాయర్

అందరూ ఉత్తరంగా పర్వతాలవైపు చూశారు దాదాపు అయిదారు మైళ్ళదాకా ఉన్నాయి కొండలు ఒకటి వెనుక ఒకటి తమకు ఎదురుగా కన్పించేవి మూడు దాదాపు నాలుగుమైళ్ళు ఉండవచ్చు దాని అవతల చిన్న నది—సెలయేరులాగా పోతూంది దానివెంబడి కదుల్తోంది— ఒక జన సమూహం రాంసింగ్ బైనాక్యులర్స్ తీసి చూశాడు, తర్వాత నాయర్, రాజూ చూచారు

దాదాపు వందమంది కాబోలు ఉన్నారు నలుగురు కాబోలు ఆఫీసర్లులాగా పక్కన వస్తున్నారు వాళ్ళందరికీ చేతిలో రైఫిళ్ళు ఉన్నాయి

"నాయర్, ఇక్కడికేగా వాళ్ళు రావటం ?" అన్నాడు రాజు

"అవును మనం ఇక్కణ్నించి పోవాలి " అన్నాడు నాయర్

"ఎక్కడికి ? ఈలోగా వాళ్ళు రారూ ?" అన్నాడు రాంసింగ్

"వాళ్ళు వచ్చేసరికి మరో గంటన్నర పడుతుంది ఆ సెలయేరు దాటి, కొండచుట్టూ తిరగాలి ఈలోగా మనం వెనక్కు పోయి మన రెండో స్థావరం చేరుకోవచ్చు " అన్నాడు నాయర్

రెండో స్థావరం అక్కడి మరో మూడుమైళ్ళు వుంటుంది అది అక్కడికంటె నాలుగయిదు వందల అడుగుల ఎత్తైన కొండమీద వుంది పైనుంచి క్రింది లోయ, కొండలు పరిశీలించవచ్చు పైకి ఎక్కి వచ్చే శత్రువుల్ని సునాయాసంగా చెదరగొట్టవచ్చు స్థావరం వెనుకనుంచి కొండ ఏటవాలుగా అడవుల్లో కలుస్తుంది అక్కణ్నుంచి మరో ఆరుమైళ్ళు దక్షిణంగా పోతే వలాంగ్ ! దాదాపు పదిగంటలు పడుతుంది, త్వరగా అడవుల్లోంచి పోగలిగితే—

"పదండి !" అన్నాడు నాయర్.

ఎవరి ఆటోమాటిక్ రైఫిలు వారు తీసుకున్నారు తాము అక్కడ వున్నట్లు ఏ గుర్తూ కన్పడకుండా పారేసిన సిగరెట్లు, (బెడ్‌చుట్టూ చుటిన కాగితాలు







# భీడుపు

రచన

"విజయ"

(గత సంచిక తరువాయి)



గంట్నురలోగాని కొండపైన చేరుకున్నారు ముగ్గురూ....గోతులు తవ్వి వున్నాయి. మూడింట్లో ముగ్గురూ రైఫిల్స్‌తోసహా కూర్చున్నారు.

సాయంత్రం అయిదున్నరయింది. సూర్యుని అస్తమయ కాంతి మేఘాలకు వింతరంగులు పూసింది. కొండకు దిగువగా అంతకుముందు కన్పించిన దళం కన్పించింది. నాయర్, సింగూ, రాజా నవ్వుకున్నారు.

శత్రుమధ్యలో, కానున్నది ఏదైనా ధిక్కరిస్తూ వెలిగింది ఆ నవ్వు.. రాంసింగ్ మాగజీన్ రెడీగా వుంచుకున్నాడు. నాయర్ కుడిచేయిలోకి ఉమ్ముక్కున ఉమ్మి, నేలకు తాకించి, పైపైన తుడుచుకుని, ట్రిగ్గర్‌మీద వుంచాడు వ్రేలును....

"భాయీ, నీవు కుడివైపు కాచుకో— నేను మధ్యన చూస్కుంటాను— రాజా భయ్యా' తైయ్యార్ కరో బేటాకో— దావత్ ఆ రహాహై !', అన్నాడు నవ్వి..

"నేను సిద్ధమే భాయీ" అన్నాడు రాజా..

వందమంది చైనా సైనికులు పైకి చూచుకుంటూ రాసాగారు. దాదాపు వంద రెండువందలగజాలు విడివిడిగా, చెదిరిపోయి నెమ్మదిగా కొండమీదకు నడువసాగారు వాళ్ళు..

రాజా ట్రిగ్గర్‌మీద వేలుంచాడు....

గుండె వేగంగా కొట్టుకుంటూంది..

మరో నిముషం.... మరో నిముషం.... అంతే...

"జైహింద్....గురూజీ భలా కరేగా !" అన్నాడు రాంసింగ్.

"జైహింద్" అన్నారు రాజా, నాయర్....

తుపాకీ ఫోర్‌సైట్‌మీదినుంచి కన్పించారు చైనావాళ్ళు..

రాంసింగ్ ట్రిగ్గర్ నొక్కాడు..

నాయర్, రాజా అతన్ననుసరించారు..

తుపాకీలు వెనక్కి కొట్టాయి..

నిశ్శబ్దాన్ని మృత్యువు భీకరంగా చీల్చుకుంటూ పోసాగింది..

ఆకుల్లాగా రాలసాగారు చైనీయులు..

కొందరు వెంటనే చిన్నచిన్న బండల వెనుకు దాగారు..

తుపాకుల మోతలో మెదడు వేడెక్కింది..

"నువ్వు పిరికివాడవి !" అందికదా ! రాజా కోపంతో పళ్ళు బిగపట్టి నొక్కాడు ట్రిగ్గర్‌ని..

మిగతా ... అయిపోయింది.. రెండోది వుంచాడు రాజా.

మళ్ళీ చూపుడువేలు స్థానం చేరుకుంది..

గాల్లోంచి చీల్చుకుంటూ పోయాయి బుల్లెట్లు.

కాస్సేపు ఆపారు ముగ్గురూ..

దిగువ చలనంలేదు.. ఎవరో కొందరు అరుస్తున్నారు దిగువ. భాష అర్థంకాలేదు..

దాదాపు ఇరవైమంది బండల చాటునుంచి పక్కగా పోయారు..

"భయ్యా, నీ వేపు జాగ్రత్త" అన్నాడు రాజా నాయర్‌ని.

"ఫర్వాలేదు" అన్నాడు నాయర్.

హఠాత్తుగా కొండమీదికి బుల్లెట్ల వర్షం కురిసింది....ముగ్గురూ తలవంచుకుని కాచుకున్నారు అది తగ్గేదాకా. నాయర్ తలెత్తి చూసేసరికి ఇందాకటి ఇరవైమంది ఎక్కుతూ వస్తున్నారు, దగ్గర అవుతున్నారు.. క్రమేణా—

నాయర్ తుపాకి అటువేపే తిప్పాడు.. ట్రిగ్గర్ కొట్టుకుంది—ముందుకీ వెనక్కీ... వాళ్ళు ఇద్దరు పడిపోయారు.. మిగతావాళ్ళు బండలకిందా, వెనుకా నక్కారు..

మరోసారి బుల్లెట్లు వానలాగా కురిశాయి పైకి. రాతిపలుకులు గాల్లోకి ఎగిరాయి. రాంసింగ్, రాజా తుపాకు లుపయోగించారు.. మళ్ళీ కొందరు ఎక్కి వస్తున్నారు..

రాజా—మాగజీన్ ఖాళీ అయిపోయింది.. మరోటి వుంచాడు రాజా త్వరత్వరగా.. బుల్లెట్లు రాలాయి మళ్ళీ.

మళ్ళీ రాజా, రాంసింగ్ తలెత్తేసరికి రెండువేపుల్నుంచీ వస్తున్నారు తమపైకి..

నాయర్ వద్దనుంచీ శబ్దంలేదు..

రాజా దగ్గర చేరాడు.. చూచాడు..

నాయర్‌ముఖం తుపాకిమీద వికృతంగా పడి వుంది.. నోట్లోంచి, చెవుల్లోంచీ నెత్తురు చిక్కగా పారుతూంది..

"భయ్యా" అన్నాడు రాంసింగ్‌ని చూచి.

రాంసింగ్ చూచాడు.. ఏమిటన్నట్లు..

"నాయర్ భాయి...." మాట రాలేదు రాజాకి..

రాంసింగ్ తుపాకీ తీసుకుని వచ్చాడు; చూచాడు.

"పద, దిగి పోవాలి— వాళ్ళతో లాభంలేదు" అన్నాడు..

"పదిలేయాలి.. పద" అన్నాడు రాంసింగ్.. ఆ... వంచుకుని నాయర్‌తలకిందనుంచీ తుపాకీ తీసుకున్నాడు రాంసింగ్.. చేతికి నెత్తురు అయింది.. దాంతో తన ముంజేయిదగ్గర, కోటువద్ద రాచాడు.. ఎర్రని మరక నిల్చింది.. బుల్లెట్లు కీచుమన్నాయి.

"నాయర్ భాయీ, మాఫ్‌కరో.." అన్నాడు రాజా.

"నాయర్ భయ్యా, నీ గుర్తు తీసుకున్నాం" అన్నాడు రాంసింగ్.. కళ్ళు చెమర్చాయి. ఇద్దరికీ—రాంసింగ్, రాజా చెరి రెండు గ్రనేడ్లు తీసుకున్నారు.. క్రిందనుంచీ పాకుతున్న వారి వైపుకు బాగా గురిచూసి విసిరారు..

కొండలు హోరుమన్నాయి ధ్వనికి.

ఇద్దరూ గబగబా క్రిందకు దిగడం ప్రారంభించారు..

దారి ఘోరంగా వుంది.. అంతకంటే మెదడు.. క్షణం క్రితం తాము ముగ్గురు.

ఇప్పుడు ఇద్దరు.. నాయర్‌లేడు..

బాధ్యత నిర్వహిస్తూ, ఎప్పుడో వేడినెత్తురుతో భారతజాతిలో పుట్టిన ఋణం తీర్చుకున్నాడు..

పది నిముషాల్లో కొండకిందకు వచ్చేశారు దాదాపు. పైనుంచీ మెషిన్‌గన్ బుల్లెట్లు కక్కింది... చుట్టూ...గాలికి కీచుమన్నాయి అవి — ఇద్దరూ బండలచాటున నక్కారు.. కాసేపు.. నిదానించి మళ్ళా బయలుదేరారు.. ఉన్నట్లుండి రాజానెవరో కాలిమీద కొట్టినట్లయింది.. పడిపోయాడు..

"సింగుభయ్యా," అన్నాడు..

రాంసింగ్ ఆగాడు.. పట్టుకుని లేవనెత్తాడు. రాజాని.

కుడితొడనుంచి నెత్తురు కారుతూంది..

"నడవగలవా ?" అన్నాడు రాంసింగ్..

బాధతో కళ్ళల్లోకి నీళ్ళువచ్చాయి రాజాకి.

"ఆఁ !" అన్నాడు రాజా కుంటుతూ..

ఇద్దరూ నెమ్మదిగా బయలుదేరారు..

సాయంకాలపు రవి—కిరణాల నీడలు వారికి రక్షణనిచ్చాయి..

మరు రోజు మధ్యాహ్నం అయ్యేసరికి వలాంగ్ చేరుకున్నారు..దారిలో ఆగి, రాంసింగ్ నెత్తురు మరీ ఎక్కువగా కారకుండా కట్టుకట్టాడు రాజాకు.

— 37వ పేజీ చూడండి

